## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:248 | బుధవారం ఏప్రిల్ 8, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# విజయన్, మోడీ మంచి మిత్రులు

## రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్

- కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది
- ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు



కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని

కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

## భారత్ ధర్మసత్రం కాదు:

# అమిత్ షా



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో ఆయా రాష్ట్రాల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా అస్సాంలోని బరాక్ లోయలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్రమ చొరబాటుదారుల ప్రస్తావన తీసుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది భాజపా వల్లే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. భాజపా అధికారంలోకి వస్తేనే ఇవన్నీ జరుగుతాయన్నారు. బరాక్ లోయలో బెంగాలీలు ఎక్కువగా ఉంటారు. దీంతో ఆయన బెంగాల్‌లో అక్రమచొరబాటుదారుల అంశాన్ని పేర్కొనడం గమనార్హం. "పౌరసత్వ సవరణ చట్టం ప్రకారం గూఢచర్యం చేసే వ్యక్తులకు దేశంలో స్థానం లేదని తెలిసే ఆ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది.

2 లో

## వార్ ఎఫెక్ట్.. 10వేలకు పైగా విమాన సర్వీసులు రద్దు



2 లో

### రేవంత్‌తో చర్చకు దిగే ఉద్దేశం లేదు:

## పినరయి విజయన్

- తలసరి ఆదాయం: కర్ణాటక, తమిళనాడు, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని రేవంత్ పేర్కొన్నారు.
- వృద్ధి రేటు: తెలంగాణ 10.7% వృద్ధిని నమోదు చేసిందని, ఇది జాతీయ సగటు (9.9%) కంటే ఎక్కువని గణాంకాలను ప్రస్తావించారు.

2 లో



## ఏసీబీకి చిక్కిన అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్

GOVERNMENT OF TELANGANA
ANTI-CORRUPTION BUREAU
HONESTY OBJECTIVITY SINCERITY

2 లో

### టాస్ ఎవరిది? మ్యాచ్ ఏ టీమ్ గెలుస్తుంది?

## ఈ ప్రకటనలతో జాగ్రత్త: సజ్జనార్



అబద్ధపు హామీలు: "టాస్ ఎవరు గెలుస్తారు?", "మ్యాచ్ ఎవరు గెలుస్తారు?" అని ముందే చెబుతామంటూ అమాయకులను ఆకర్షిస్తారు.

2 లో

## మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటి?: హరీశ్‌రావు

- ఎక్కడ జరిగింది?: వికారాబాద్ జిల్లా పరిగి వెళ్తుండగా, నార్సింగి పోలీస్ అకాడమీ కూడలి వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- ఎవరు అరెస్టయ్యారు?: హరీశ్‌రావుతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మరియు ఇతర కీలక నాయకులను పోలీసులు అరెస్టు చేసి శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
- ప్రస్తుత స్థితి: కొద్దిసేపటి తర్వాత పోలీసులు వారిని విడుదల చేశారు.



హైదరాబాద్: ఇండస్ట్రియల్ పార్క్ బాధిత రైతులను కలిసేందుకు పరిగి వెళ్తూ అరెస్టయిన మాజీ మంత్రి హరీశ్‌రావు విడుదలయ్యారు. ఆయనతోపాటు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలను శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు.. కొద్దిసేపటి తర్వాత విడుదల చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. మళ్లీ గెలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పగటి కలలు కంటున్నారని విమర్శించారు.

2 లో

## పరీక్షలు రాసి వస్తున్న 'పది' విద్యార్థుల బస్సును ఢీకొన్న లారీ



2 లో

## సోదరుడికి మెసేజ్ చేసి..

### కొండాపూర్‌లో యువకుడి ఆత్మహత్య



2 లో

## అసదుద్దీన్‌కు బహుమతిగా ఇవ్వడానికే మూడు భాగాలుగా జీహెచ్ఎంసీ: రామచందర్‌రావు



2 లో

## మోకాలి శస్త్ర చికిత్సకు రూ.3 లక్షల ఎల్ ఓ సి మంజూరు -- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు గ్రామస్తుల కృతజ్ఞతలు

**మల్లెలమడుగు గ్రామ మహిళకు అండగా నిలిచిన ప్రజా ప్రతినిధులు -- సర్పంచ్ చొరవతో త్వరితగతిన సహాయం**



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మల్లెలమడుగు గ్రామపంచాయతీకి చెందిన బొడ్డుపల్లి అనసూయమ్మ (భర్త: సత్యం) కు మోకాలి శస్త్రచికిత్స కోసం సుమారు రూ.3 లక్షలు అవసరమని వైద్యులు సూచించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబం గ్రామ సర్పంచ్ మచ్చా నరసింహారావు ని సంప్రదించింది.సర్పంచ్ వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి విషయం తెలియజేయగా, వారు తక్షణమే స్పందించి ప్రజా ప్రభుత్వంలో భాగంగా బాధిత కుటుంబానికి రూ.3 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రజలకు అత్యవసర సమయములో ఎల్ఓసి సంజీవినిలా పనిచేస్తుందని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను ఆదుకుంటుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి అవసరాల నిమిత్తం ఎల్ఓసి అందించేందుకు తాను ఎప్పుడు సిద్ధంగానే ఉంటానని నియోజకవర్గ ప్రజలు నా దృష్టి తీసుకురావాలని ఎమ్మెల్యే పాయం తెలిపారు.

బొడ్డుపల్లి సత్యం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ సహాయం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న సర్పంచ్ మచ్చా నరసింహారావు ను అభినందించారు.

## గ్రామ భద్రతకు సీసీ కెమెరాలే కవచం --ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 7**





మహబూబాబాద్ జిల్లా

గూడూరు పోలీస్ స్టేషన్‌పై ఆకస్మిక తనిఖీ, పోనుగోడు గ్రామ సందర్శన

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గూడూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ గదులు, రికార్డుల నిర్వహణ, పని విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.స్టేషన్‌లో సిబ్బంది సంఖ్య, వారి విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి గురించి గూడూరు గిరిధర్ ను ఎస్సైని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, గ్రామపంచాయతీల వివరాలు, అక్కడ అమలు చేస్తున్న భద్రతా చర్యలపై సమగ్రంగా చర్చించారు.అనంతరం ఎస్పీ ఎంపిక చేసిన గ్రామపంచాయతీ అయిన పోనుగోడు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో హెల్మెట్ వినియోగం అమలు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు పర్యవేక్షణ విధానాన్ని పరిశీలించారు. గ్రామస్థులు తీసుకున్న నిర్ణయాలతో హెల్మెట్ వినియోగం కచ్చితంగా అమలవుతున్న తీరు, గ్రామమంతా సీసీ కెమెరాల కవరేజీలో ఉండడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గ్రామ భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రజలు మరియు పోలీస్ శాఖ కలిసి పనిచేస్తే గ్రామాలను నేర రహితంగా, సురక్షితంగా మార్చుకోవచ్చని ఎస్పీ తెలిపారు.

## డిసిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బాణావత్ శంకర్ నాయక్

**వెల్దండ,ఏప్రిల్,08(జనసముద్రం న్యూస్)**



నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా వెల్దండ మండలానికి చెందిన బానావత్ శంకర్ నాయక్ నియమితు లయ్యారు.మంగళవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో శంకర్ నాయక్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భం గా శంకర్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కార్యద ర్శిగా నియమించి నందుకు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎంపీ మల్లు రవి జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి ప్రభుత్వ పథకాలను ప్రజల్లో కి తీసుకువెళ్లడానికి అందరితో కలిసి పనిచేస్తాన ని అన్నారు.

## పరీక్షలు రాసి వస్తున్న 'పది' విద్యార్థుల బస్సును ఢీకొన్న లారీ

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం: పదో తరగతి పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థుల బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ఘటన ఖమ్మం గ్రామీణ మండలం సత్యనారాయణపురంలో చోటుచేసుకుంది. అరెంపుల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు.. సత్యనారాయణపురంలో పదో తరగతి పరీక్షలు రాసి బస్సులో బయలుదేరారు. బస్సును లారీ ఢీకొట్టడంతో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ఉన్నారు. గాయపడిన విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒక ఉపాధ్యాయురాలు కూడా ఉన్నట్లు సమాచారం.

## ఏసీబీకి చిక్కిన అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఆచార్య జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఒక విత్తన కంపెనీ నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ కళాశాలతో పాటు, ఎల్బీనగర్‌లోని గోవర్ధన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

## భారత్ ధర్మసత్రం కాదు: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

రెడ్ కార్పెట్ వేసి మరీ అక్రమ చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోంది. భారత్ ధర్మసత్రం కాదు. అక్రమ చొరబాటుదారులకు ఇక్కడ స్థానం లేదు. ఒక్కసారి భాజపా అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది. బెంగాల్‌లో ఉన్న చొరబాటుదారులను తిరిగి వారి దేశాలకు వెళ్లగొడతాం" అని అమిత్ షా పేర్కొన్నారు.

బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్

"కాంగ్రెస్ నేతలకు అసలు ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే ఉద్దేశం ఉండదు. నిరసనకారులను మెచ్చుకుంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ పార్టీ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు" అని పేర్కొన్నారు.

## వార్ ఎఫెక్ట్.. 10వేలకు పైగా విమాన సర్వీసులు రద్దు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ నుంచి ఆ ప్రాంతానికి వెళ్లే విమాన సర్వీసులను దేశీయ విమానయాన సంస్థలు రద్దు చేస్తున్నాయి . యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 10 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పశ్చిమాసియాకు భారత్ నుంచి రోజుకు 300 నుంచి 350 వరకు విమాన సర్వీసులు నడుస్తుంటాయి. ఘర్షణల కారణంగా ఆ సంఖ్య 80-90కి పడిపోయిందని పేర్కొంది.మరోవైపు.. సుదూర విమాన ప్రయాణాలకు సంబంధించి పైలట్ల 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్'ను డీజీసీఏ తాత్కాలికంగా సడలించింది. విమాన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకే ఈ నిర్ణయమని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.


## బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్



పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు.

ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్రదేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు.

## జాబిల్లి కాదు.. మన వసుంధరే..



ఆర్టెమిస్-2 మిషన్‌లో భాగంగా చంద్రుని చుట్టూ ప్రదక్షిణ చేసిన వ్యోమగాములు.. తిరిగి భూమి వైపు తమ ప్రయాణం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే చంద్రుని అవతలి వైపు నుంచి వ్యోమగాములు తీసిన భూమి ఫొటోను నాసా విడుదల చేసింది. తిరుగు ప్రయాణంలో ఈ మిషన్ కమాండర్ రీడ్ వైస్‌మాన్ ఈ ఫొటో తీసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ సైతం సోషల్ మీడియాలో షేర్ చేసింది. "జాబిల్లి అవతలి వైపు నుంచి తీసిన మొదటి భూమి ఫొటో ఇది" అని పేర్కొంది.ఆర్టెమిస్-2 యాత్రలో ముగ్గురు అమెరికన్లు, ఒక కెనడావాసి భాగస్వాములయ్యారు. వీళ్లంతా చందమామపై కాలు మోపకుండా.. సుదూరం నుంచే జాబిల్లిని చుట్టి వస్తున్నారు. జాబిల్లి యాత్రకు నిర్దేశించిన రాకెట్, వ్యోమనౌకలోని కీలక వ్యవస్థల పనితీరును పరిశీలించడమే ఈ మిషన్ ఉద్దేశం.

## రేవంత్‌తో చర్చకు దిగే ఉద్దేశం లేదు: పినరయి విజయన్

మొదటిపేజీ తరువాయి

తిరువనంతపురం: తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు.

నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు. ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు.

మీ హయాంలో ఏం చేశారో చూపించండి: రేవంత్‌రెడ్డి

తెలంగాణ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ రాసిన లేఖపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. కేరళ ప్రభుత్వ పనితీరుపై తన విమర్శలను ఎంతో గౌరవప్రదంగా, హుందాగా వ్యక్తం చేశానని అన్నారు. విజయన్ మాత్రం తక్కువ స్థాయి భాషను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. " మీ అసహనపూరిత వ్యాఖ్యలకు నేను అదే రీతిలో స్పందించను. మీరు నా రాష్ట్రానికి వచ్చినప్పుడు, ఒక అతిథికి చేయాల్సిన అన్ని మర్యాదలు చేస్తానని మాట ఇస్తున్నా. ప్రస్తుత తెలంగాణ పరిస్థితికి మీరు నీతి ఆయోగ్ ఎస్డీజీ ఇండెక్స్ 2023-24ని ప్రామాణికంగా చూపిస్తున్నారు. ఆ సూచీ డిసెంబర్ 2023తో ముగిసిన బీఆర్ఎస్ పదేళ్ల దుష్పరిపాలనను ప్రతిబింబిస్తుంది. మా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకుంది. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా ఉండి.. 10.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేరళ ప్రజలకు మీ హయాంలో ఏం జరిగిందో చూపించండి" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటి?: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

"కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా రాదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వచ్చేది సింగిల్ డిజిట్ మాత్రమే. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది. ప్రతిపక్షాలు కనీసం ప్రశ్నించవద్దని, ధర్నాలకు పోవద్దని అంటున్నారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు, విజిలెన్స్ కేసులు అంటున్నారు. మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని హరీశ్‌రావు మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి వెళ్తుండగా నార్సింగి పోలీస్ అకాడమీ కూడలి వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## టాస్ ఎవరిది? మ్యాచ్ ఏ టీమ్ గెలుస్తుంది? ఈ ప్రకటనలతో జాగ్రత్త: సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

ఐపీఎల్ క్రికెట్ ఫీవర్‌ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యక్తులు చేస్తోన్న మోసపూరిత ప్రకటనలపై పోలీసులు అప్రమత్తమయ్యారు. కేవలం డబ్బు కోసం కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు అసత్య ప్రచారాలు చేస్తూ సామాన్యుల్ని తప్పుదోవపట్టిస్తున్నారని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. టాస్ ఎవరిది? మ్యాచ్ ఏ టీమ్ గెలుస్తుంది? అని ముందే చెబుతామంటూ అమాయకుల్ని తమ ఛానెల్స్‌లో సబ్‌స్క్రైబ్ చేయించుకొని నిలువునా ముంచే బెట్టింగ్ ఊబిలోకి లాగుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి నకిలీ ప్రిడిక్షన్ ఛానళ్లలో చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని ఈ సందర్భంగా సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఈ తరహా ప్రమోషన్ల విషయంలో హైదరాబాద్ సైబర్ క్రైం విభాగం కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. గత నెల రోజుల వ్యవధిలో 494 పెయిడ్ ప్రకటనలు, వాటిని ప్రచారం చేస్తున్న 129 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ని బ్లాక్ చేయించినట్లు వెల్లడించారు. ఈ నిఘా నిరంతరం కొనసాగుతుందని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. ఇలాంటి మోసపూరిత యాడ్స్ మీ దృష్టికి వచ్చినా, లేదా మీరు మోసపోయినా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా http://cybercrime.gov.in వెబ్‌సైట్‌లోనూ ఫిర్యాదు చేయొచ్చన్నారు.

## అసదుద్దీన్‌కు బహుమతిగా ఇవ్వడానికే మూడు భాగాలుగా జీహెచ్ఎంసీ: రామచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి

రాజేంద్రనగర్ (హైదరాబాద్): మేయర్ పదవిని అసదుద్దీన్‌కు బహుమతిగా ఇవ్వడానికే జీహెచ్ఎంసీని మూడు ముక్కలుగా విభజించారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. సోమవారం రాత్రి హైదరాబాద్ అత్తాపూర్ సర్కిల్ ఉప్పర్‌పల్లికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మజ్లిస్‌కు అనుకూలంగా జీహెచ్ఎంసీని ఏర్పాటు చేశారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మజ్లిస్‌ను అడ్డుకొనే సత్తా భాజపాకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఒకప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితమైన కమలం పార్టీ ప్రస్తుతం 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. భవిష్యత్తులో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రూరల్ జిల్లా అధ్యక్షుడు పి.రాజ్‌భూపాల్‌గౌడ్, టి.శ్రీనివాస్‌రెడ్డి, వై.శ్రీధర్, బి.బాల్‌రెడ్డి, ఎన్.మల్లారెడ్డి, ఎస్.విజయ్‌కుమార్, ఎస్.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సోదరుడికి మెసేజ్ చేసి..

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలి పీఎస్ పరిధిలో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కొండాపూర్‌లోని మైహోం మంగళలో ఉంటున్న వెంకటకృష్ణసాయి (30).. తన ఫ్లాట్‌లో గొంతు కోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అంతకుముందు సోదరుడికి మెసేజ్ చేశాడు. అతడు వచ్చి తలుపులు తెరిచి చూసేలోపు కృష్ణసాయి చనిపోయి ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 7, 2026:**

ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారులు డా. ప్రసాద్, డా. సుధాకర్ నాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత లతో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రతి ఒకరికి మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో 25 ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, పట్టణ దవాఖానాలు, మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్







కళాశాలల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచి ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది నియామకం చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బెల్లంపల్లి, లక్షెట్టిపేట ప్రాంతాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని, జిల్లాలోని భీమారం, కన్నేపల్లి మండల కేంద్రాలలో ప్రజల సౌకర్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్
పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్స్ రే, ఫోటోథెరపి సేవలు అందిస్తున్నామని, నర్సింగ్ కళాశాల పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆరోగ్యం కోసం ఐక్యంగా విజ్ఞాన శాస్త్రం అండతో సమగ్ర ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం తయారు చేసుకోవాలని, 72 రకాల రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందించడం జరుగుతోందని తెలిపారు. జాతీయ క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా కేసులను గుర్తించడము, మొబైల్ ఎక్స్రే ద్వారా మారుమూల గ్రామాలలో పరీక్షలు చేయడం, జాతీయ కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో 100 శాతం గర్భవతుల నమోదు, ఆసుపత్రులలో ప్రసవాలు, సిజేరియన్లు లేకుండా సాధారణ ప్రసవాలపైన ప్రజలలో అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. 100 శాతం టీకాలు ఇప్పించడం, అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం, డయాబెటిస్, బిపి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి సరైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. 14 సంవత్సరాల వయసు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ అందించడం జరుగుతుందని, హోమియోపతి, ఆయుర్వేదం లాంటి ఆయుష్ ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, నర్సింగ్ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వైద్యాధికారులు డా. అమర్, డా. రమ్య, వైద్య సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్ర తనిఖీలు -- అశ్వరావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటన

**జనసముద్రం న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి వాటి నాణ్యతను సమీక్షించారు. డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించి, నిల్వ ఉంచిన బెల్లం నాణ్యతపై సందేహం వ్యక్తం చేస్తూ సరఫరా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చింతపండు, కూరగాయల నాణ్యతను కూడా పరిశీలించి ఎల్లప్పుడూ తాజా, నాణ్యమైన ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని ముందుగా పూర్తిగా పరిశీలించిన తర్వాతే అందించాలని, ఇందుకు 8,9,10 వ తరగతి విద్యార్థులను కూడా ఆహార పరిశీలనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. తరగతి గదిలో 6 వ, 7వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, చికెన్ ఎన్ని సార్లు పెడుతున్నారు,ఆహార నాణ్యత, ఇతర సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే



విషయంపై సిబ్బందిని ప్రశ్నించారు. గ్యాస్ సరఫరా, వంటశాల నిర్వహణ, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకొని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. జిల్లాలో మెనూ పాటించని పరిస్థితులు తమ దృష్టికి వచ్చిందని అలాంటివి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం అశ్వరావుపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఔట్ పేషెంట్ విభాగం, వార్డులు, రక్త పరీక్ష కేంద్రం, మందుల నిల్వ గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, కొరత ఉంటే వెంటనే ఇండెంట్ చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సేవల విభాగాన్ని పరిశీలించి అర్హులైన ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్, ఎక్స్-రే విభాగాలను పరిశీలించిన సందర్భంగా సేవల్లో ఆలస్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ టెక్నీషియన్ల కొరత ఉన్నట్లు తెలుసుకొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇన్ పేషెంట్ వార్డుల్లో రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించి,ఆహారం తయారు చేసే ప్రదేశాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతి రోగికి ఆహారం కోసం ఎంత నిధులు చెల్లిస్తున్నారని కాంట్రాక్టర్ను అడగగా 80 రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెల్లించే నిధులకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందించాల్సిన పోషకాహారంలో అరటిపండ్లు, గుడ్లు కనిపించకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే పేదవారికి ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం కోసమే ప్రభుత్వం ఈ భోజనాన్ని అందిస్తుందని దానికి అనుగుణంగా ప్రతి రోగికి నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందించడం అధికారుల బాధ్యత అన్నారు. వైద్యశాఖ అధికారులు రోగులకు అందించే ఆహారం పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, స్థలం విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, చేరువ మార్గాలు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట తహసీల్దార్ కిషోర్, ఎంపీడీవో అప్పారావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఆర్ఎంఓ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు ---రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా,

**• పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష --- వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 07,2026:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు , ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్లో ఉన్న పాత కేసులపై రామగుం డం సీపీ, ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు. దొంగతనాల నివారణ మరియు కేసుల



ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు. రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.
ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 7, 2026:**

ప్రభుత్వ పాఠశాలను, సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, పారిశుద్ధ్య నిర్వహణ, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ



బలోపేతం దిశగా అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ప్రిన్సిపల్ కు సూచించారు. అనంతరం మండలంలోని పోచంపహాడ్




గ్రామం పరిధిలో మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి జాతీయ రహదారి 63 విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, వివిధ ధ్రువపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు,

**• ప్రభుత్వ సేవలు ప్రజలు వినియోగించుకోవాలి, భీమారం పశువైద్యాధికారి రాకేష్ శర్మ,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతి నిధి సిరి పురం మధుకర్ ఏప్రిల్ 07,2026:**



రాష్ట్ర ప్రభుత్వం పశు సంపద కోసం ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భీమారం పశువైద్యాధికారి రాకేష్ శర్మ అన్నారు, మంగళవారం రోజు న భీమారం మండలంలో ని దాంపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు, పశువైద్యాధికారి రాకేష్ శర్మ మాట్లాడుతూ, పశువులు ఉన్న రైతులు తప్పకుండా గాలికుంటు టీకాలు వేయించాలని, భీమారం పశు వైద్యశాలలో పశువులకు పచ్చి గడ్డి కోసం గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు తీసుకొని వెళ్లాలని, గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం ఈనెల 20 వరకు జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో దాంపూర్ సర్పంచ్ చేగొండ కుమార్, గోపాలమిత్ర సిబ్బంది సంపత్, రమేష్, పాల్గొన్నారు

# పక్కగా ముఖ నిర్ధారణ పక్రియ...





**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి ఏప్రిల్ 07( జన సముద్రం న్యూస్ ):-**

జిల్లాలో ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారిని పక్కాగా ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ పట్టణం ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందని, ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారి నుండి ఫేషియల్ నిర్ధారణ ప్రక్రియను యాప్ ద్వారా చేస్తామన్నారు. ఈ ప్రక్రియ ఈరోజు ,రేపు మెదక్ పట్టణంలోని 7, 20, 21 ,22 వార్డుల్లో కొనసాగుతుందన్నారు.
వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది నాలుగు బృందాలుగా ప్రక్రియలు చేపడుతుందన్నారు. నిర్ధారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. మరణించిన వారిని పెన్షన్ పథకం నుండి తొలగించడానికి, పెన్షన్ పొందుతున్న వారిని నిర్ధారించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాసరావు, సర్ఫ్ డైరెక్టర్ సోషల్ సెక్యూరిటీ గోపాల్, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్ టి. జి ఆన్లైన్, కృష్ణంరాజు, మృనాల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

కరకగూడెం మండలంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు 29 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 29,03,364 విలువైన కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆర్థికంగా బలహీన వర్గాల అమ్మాయిల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దినేష్ కుమార్ ఎమ్మార్వో ,ఎంపీడీవో, ఎంఈఓ ,ఎంపీ ఓ, హౌసింగ్ ఏ ఇ,ఎపిఎం, మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ఎర్ర సురేష్, రాందాస్ నాయక్, జలగం క్రిష్ణ, పోలేబోయిన తిరుపతయ్య, నాగబండి వెంకటేశ్వర్లు, తొలెం నాగేశ్వరరావు, పడిగ సమ్మయ్య, నేతాజీ, సాగర్, షేక్ రఫీ గారు, సర్పంచ్లు, మండల అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మావెలిక్కరలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన తుళ్లూరి బ్రహ్మయ్య.

**• కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా అలప్పూజ జిల్లాలో రోడ్‌షోకు హాజరైన సీఎం**

**అలప్పుజ కేరళ:జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

కేరళ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా అలప్పూజ జిల్లా మావెలిక్కర అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించిన రోడ్‌షో కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హెలీపాడ్ వద్ద ఆయనకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ తుళ్లూరి బ్రహ్మయ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డికి ఉత్సాహ భరిత స్వాగతం అందించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్న ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ, కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.




సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 7, 2026:





వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాలజిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గూడూరి శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, జిల్లా రవాణా అధికారి సంతోష్, కార్మిక శాఖ అధికారితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ -- ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు తేమ శాతం 17 శాతం కంటే ఎక్కువ ఉంటే, ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యం తీసుకొని రావాలని రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు వారి ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓ పి ఎం ఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా "కౌలు రైతు ధ్రువీకరణ పత్రం" ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై ఎా అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితముగా వ్రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యంను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం జరిపే సమయములో తేమ శాతం 17 మించకుండ ఉండేలా చూసుకోవాలని, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాధ్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబశీదిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్ లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను మంచిర్యాల జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాలి

**•కలెక్టర్ స్నేహ శబరీష్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 7



మహబూబాబాద్ జిల్లా లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సూచించారు.టీ ప్రైడ్, తెలంగాణ ఐపాస్ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయాలని తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి పరిశ్రమల పెట్టుబడుల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐపాస్ చట్టం, టీ ప్రైడ్ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టి జి ఐ పాస్ చట్టం కింద వివిధ శాఖల నుండి అనుమతులు పొందేందుకు 30 యూనిట్లు ?36.90 కోట్ల పెట్టుబడితో దరఖాస్తు చేసుకున్నాయని తెలిపారు. అందులో 64 అనుమతులు ఇప్పటికే మంజూరు చేసినట్లు చెప్పారు.టీ ప్రైడ్ పథకం ద్వారా 2025 నవంబర్ 1 నుండి 2026 ఏప్రిల్ 7 వరకు కాలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వాహనాల మంజూరు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో ఎస్టీ వర్గానికి 42 యూనిట్లకు ?1,34,18,564 సబ్సిడీ, ఎస్సీ వర్గానికి 1 యూనిట్‌కు ?1,36,500 సబ్సిడీ మంజూరు చేసినట్లు చెప్పారు.అలాగే మొత్తం 43 పరిశ్రమలకు పెట్టుబడి రాయితీలకు కమిటీ అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం నుండి ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ అన్ని వర్గాల యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, అట్టి అవకాశాలను యువతీ యువకులు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమే సూచించారు, అందుకోసం సంబంధిత విభాగాల సిబ్బంది ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు,ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయేందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్ రావు, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్, ఫ్యాక్టరీస్ శాఖ, కమర్షియల్ టాక్స్ శాఖ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు, టౌన్ ప్లానింగ్ అధికారి తారక్ సాయి, సిబ్బంది ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 7, 2026:





ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం జన్కాపూర్, టేకులపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీటి ట్యాంకులను ప్రతి 10 రోజులకు శుభ్రపరచాలని, పైప్ లైన్ల లీకేజీలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అంగన్వాడి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, సౌకర్యాల వివరాలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి సదరం సర్టిఫికేట్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రమ్య, హౌసింగ్ ఏఈ గౌతమి, పంచాయతీ కార్యదర్శులు పారిపెల్లి శ్వేత, రమణ, ఉప సర్పంచ్ లు కోట ఇంద్రమోహన్, పోలగాని దేవక్క, ఏపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**•షీ టీమ్స్, ఏ హెచ్ టి యు కార్యాలయాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్




మంగళవారం చుంచుపల్లిలోని షీ టీమ్స్, ఏ హెచ్ టి యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు.ముందుగా షీ టీం, ఏ హెచ్ టి యు కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్,ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చుని తెలిపారు.మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన ౧+ఔౙ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యలని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి పిలిచి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు.

మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ాౠఖ సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ాౠఖ మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్,షీ టీం ఏఎస్సై నాగయ్య,షీ టీం సభ్యులు మల్లికాంబ,రాంబాబులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతికి పూర్తి ఏర్పాట్లు చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 7, 2026:



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల దృష్ట్యా ఈ నెల 14వ తేదీన పూర్తి ఏర్పాట్లు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, 9.30 గంటలకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరుగుతుందని, 10 గంటలకు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, అలంకరణ, మరమ్మత్తుల నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు, అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల నిమిత్తం వైద్య శిబిరం నిర్వహణ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు అన్ని శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ముందు విపరీతమైన దుమ్ము, ఇబ్బందుల్లో ప్రయాణికులు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 07:

మంచిర్యాల-చెన్నూర్ ప్రధాన రహదారిలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ దగ్గర విపరీతమైన దుమ్ము ధూళితో రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రోడ్డుపై పేరుకుపోయిన బూడిదను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని వెంటనే రోడ్డుపై ఉన్న మట్టి, బూడిదను తొలగించాలని, విధులు నిర్వహించి ఇంటికి వెళ్తున్న కార్మికులపై కూడా



విపరీతమైన దుమ్ము ధూళి పడుతూ ఉండడంతో , వెంటనే అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు కోరుతున్నారు

# మహిళ మృతికి కారణమైన కారు డ్రైవర్ కు ఒక సంవత్సరం ఆరు నెలలు జైలు శిక్ష ఐదువేల రూపాయలు జరిమానా

జనసముద్రం న్యూస్ ఏప్రిల్:07 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లీగల్:

మహిళ మృతికి కారణమైన కార్ డ్రైవర్ కు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు కేసు వివరాలు ఇలా జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం కు చెందిన నివాసి నాచబోయిన ప్రశాంత్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో 22 ఏప్రిల్ 2016 న ఇచ్చిన తన ఫిర్యాదులో వారి ఇంట్లో వారి తల్లిదండ్రులు నాచబోయిన వెంకన్న లలిత లు 21 ఏప్రిల్ 2016 రాత్రి నిద్రించుచుండగా మహీంద్రా కారు టీఎస్ 04 ఇజే 999 పాల్వంచకు చెందిన నందిగామ పవన్ కుమార్ తన కారును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఇంట్లోకి డాష్ ఇవ్వగా తన తల్లి నాచబోయిన లలిత తీవ్ర గాయాల తో అక్కడికక్కడే చనిపోయినదని

దీనికంటే ముందే 100 గజాల దూరంలో మాచినపేట కు చెందిన లాకావత్ సాయికుమార్ బోడా అశోక్ కుమార్ ల మోటార్ సైకిల్ నెంబరు ఏపీ 24 ఏఎల్ 1262 ను కు డ్యాస్ ఇవ్వగా వారిద్దరికీ తీవ్ర గాయాలు అయినవ ని ఫిర్యాదులో పేర్కొనగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ కే రామ దాస్ కేసు నమోదు చేసుకున్నారు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాస్ దర్యాప్తు అనంతరం కోర్టు లొ చార్జిషీట్ వేయగా కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు విచారణ అనంతరం కారును డ్రైవ్ చేసిన నందిగామ పవన్ కుమార్ కు ఒక సంవత్సరం 6 నెలల జైలు శిక్ష ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు ప్రాసిక్యూషన్ ను ఏపీపీ బి విశ్వశాంతి నిర్వహించారు కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి రాఘవయ్య కోర్ట్‌రాజ ఉపేందర్ రావు లు సహకరించారు

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్ మృతి తీరని లోటు....

**- కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు....**

కొల్చారం, ఏప్రిల్ 07 (జన సముద్రం న్యూస్ ):-



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్ గత కొన్ని రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. ఆయన కొంతకాలంగా మెదక్ మార్కెట్ చైర్మన్ గా పనిచేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి అత్యంత సన్నితుడు ముత్యం ప్రవీణ్ కుమార్. సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు, ముత్యం ప్రవీణ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీ కొనసాగాడు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చేరగానే సునీత లక్ష్మారెడ్డి తో పాటు పాటు ముత్యం ప్రవీణ్ కూడా టిఆర్ఎస్ పార్టీలో చేరాడు. ముత్యం ప్రవీణ్ కుమార్ మరణించిన సంగతి తెలియగానే కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశ్చర్యానికి గురయ్యారు.

# టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఆమనగల్లు లో ఘన స్వాగతం

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



ఆమనగల్లు నాగర్ కర్నూలు జిల్లా పర్యటనకు వెళు న్న రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి, సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్ లకు మంగళవారం ఆమనగల్లు పట్టణంలో ఘన స్వాగతం లభించింది. మాజీ సర్పంచ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు. ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు వేసవి సెలవుల్లో వేతనం ఇవ్వాలి...

**•సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రియల్ 07**

మధ్యాహ్న భోజన (వంట) కార్మికులకు వేసవి సెలవుల్లో వేతన ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ డిమాండ్ ... ఎర్రుపాలెం మండల కేంద్రం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సిఐటియు అనుబంధ సంఘం మధ్యాహ్న భోజన కార్మికుల చింతిరాల దేవకరణ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సదర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట కార్మికులు వేలాది మంది గత 24



సంవత్సరాలుగా అతి తక్కువ వేతనం ఇస్తూ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీసం వేసవి సెలవుల్లో కూడా వేతన ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు..

సుదీర్ఘ కాలంగా వంట కార్మికుల యొక్క సమస్యలు పరిష్కారంచేటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా వంట కార్మికులకు వెయ్యి నుండి రెండు వేల వేతనం సాధించుకోవటం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే వంట కార్మికులకు 10వేల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేసారు. వంట కార్మికులకు సామాజిక భద్రత కల్పించే పిఎఫ్, ఈ.ఎస్.ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా పథకం వర్తింప చేయాలని, గతంలో అల్పాహారం చేసిన బిల్లులు, పారితోషిక బకాయిలను సత్వరం చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన వంట కార్మికులకు కోడి గుడ్లను, నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ,లక్ష్మి, శాంత కుమారి పార్వతి, తదితర కార్మికులు పాల్గొన్నారు

# అమ్మడుగూరులో జై సౌడేశ్వరి మాత నినాదాలతో మార్మోగిన జ్యోతి మహోత్సవాలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి -- సత్యసాయి జిల్లా, అమ్మడుగూరు**

సత్యసాయి జిల్లా అమ్మడుగూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీ సౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతి మహోత్సవాలు ఏప్రిల్ 6న భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామం అంతా భక్తి, ఉత్సాహంతో కళకళలాడింది.

ఉత్సవాల ప్రత్యేకతలు

మహోత్సవాల్లో భాగంగా మహా రథోత్సవం, జ్యోతి ఊరేగింపు, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.

### ప్రధాన ఆకర్షణ -- నూతన బ్రహ్మరథం

ఈ ఏడాది ప్రత్యేకంగా సుమారు ?50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన బ్రహ్మరథం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దాదాపు 50 అడుగుల ఎత్తైన ఈ మహారథాన్ని కర్ణాటక నుంచి తెప్పించిన మల్లెపూలతో అలంకరించారు.



రంగురంగుల తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన రథం రాత్రివేళ మరింత అందంగా దర్శనమిచ్చింది.

### భక్తి ఉత్సాహం వెల్లివిరిసింది

రథోత్సవం సందర్భంగా భక్తులు "జై సౌడేశ్వరి మాత" నినాదాలతో పురవీధులను మార్మోగించారు. గ్రామంలోని ఉట్టి ప్రాంతం వరకు రథాన్ని ఘనంగా ఊరేగించారు. అక్కడ ప్రత్యేక పూజలు, శాంతి పూజలు నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి, భక్తులు పసుపు, కుంకుమ, టెంకాయలు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలు చాటుకున్నారు.

### భక్తుల భారీ రద్దీ

ఈ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

### భక్తులకు సదుపాయాలు

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదానం, తాగునీరు, మజ్జిగ, వైద్య శిబిరాలు సమకూర్చారు.

### నిర్వాహకులు

ఈ ఉత్సవాలను ఆలయ ధర్మకర్తలు పట్టా పురుషోత్తం రెడ్డి, ఉమాదేవి దంపతులు, వారి కుటుంబ సభ్యులు మరియు భక్త దాతలు ఘనంగా నిర్వహించారు.

మొత్తంగా అమ్మడుగూరు గ్రామం భక్తి, ఉత్సాహంతో నిండిన పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి: ఏపూరి దాలయ్య.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 7 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమలలో జరిగే గోపాలపురం నియోజకవర్గస్థాయి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను దళితులంతా ఐక్యంగా జయప్రదం చేయాలని

రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి యేపూరి దాలయ్య అన్నారు.

ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సమావేశం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గారు ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన జరగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి



వేడుకలు ఘనం నిర్వహించటానికి మండలంలోకి అన్ని గ్రామాలనుంచి భారీ ఎత్తున హాజరై పంగిడిగూడెం నుంచి ద్వారక తిరుమల వరకు జరుగు జయంతి వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .మన నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకి, మన మండలంలోని దళితులంతా ఏకతాటిపై ఉండి, ఆయనకు మద్దతుగా నిలుద్దామన్నారు .

ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి యేపూరి దాలయ్య , జడ్పీటీసీ శ్యామ్యులు , రాజమండ్రి పార్లమెంట్ కార్యదర్శి దాసరి ధనలక్ష్మి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లూరి బాలాజీ ,గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు గురజాల చంద్రరావు గ్రామ మాజీ సర్పంచ్ కుంటం స్వర్ణలత ,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు ,వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,అన్ని గ్రామాల ఎస్సీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యువత ఉపాధి అవకాశాలకు ప్రధాని ఇంటర్న్‌షిప్ పథకం వరం

**•ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 07(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం యువతకు ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.హనుమకొండ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం మూడవ దశ ప్రారంభమైనట్లు వెల్లడించారు. 2024-25 బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించినట్లు గుర్తుచేశారు.ఈ పథకం ద్వారా యువతకు ప్రముఖ కంపెనీలలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించబడతాయి. దీని ద్వారా వాస్తవ వ్యాపార వాతావరణంలో అనుభవం, వివిధ రంగాల్లో పరిజ్ఞానం పొందే అవకాశం ఉంటుంది. ఇంటర్న్‌షిప్ కాల వ్యవధి 6 నెలలు లేదా 9 నెలలు ఉంటుంది. అభ్యర్థులకు నెలకు రూ.



9,000 స్టైపెండ్‌తో పాటు ఒకేసారి రూ. 6,000 గ్రాంట్ అందించబడుతుంది.

అదనంగా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజనల కింద జీవిత భీమా సౌకర్యాలు కూడా లభిస్తాయి.

### అర్హతలు:

వయస్సు 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలి కనీసం 10వ, 12వ తరగతి ఉత్తీర్ణతతో పాటు ఐటీఐ లేదా పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసి ఉండాలి వార్షిక ఆదాయం రూ. 12 లక్షలు మించకూడదు.

### దరఖాస్తు విధానం:

అభ్యర్థులు అధికారిక పోర్టల్‌లో మొబైల్ నంబర్ ద్వారా రిజిస్టర్ చేసుకుని, ఆధార్ ఈ-కేవైసీ ద్వారా ఈమెయిల్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి. అనంతరం విద్యార్హతల మెమోలను జెపిజి లేదా పిడిఎఫ్ ఫార్మాట్‌లో అప్లోడ్ చేసి, తమ అర్హతలకు అనుగుణంగా గరిష్ఠంగా మూడు ఇంటర్న్‌షిప్ అవకాశాలను ఎంపిక చేసుకుని దరఖాస్తు సమర్పించాలి.

సంప్రదించవలసిన వివరాలు:

టోల్ ఫ్రీ నెంబర్: 1800116090

జిల్లా పరిశ్రమల కేంద్రం: 9441903435

యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# ట్రంప్ డెడ్‌లైన్ వేళ.. ఇరాన్ 'కిరీటం' ఖర్గ్‌పై దాడులు

ఇంటర్నెట్‌డెస్క్: ఇరాన్ ఆర్థిక కిరీటమైన ఖర్గ్ ఐలాండ్ (ఖష్ఘుతీస్త్ర ×ంశ్రీఖఅఎ) పై మరోసారి దాడులు జరిగాయని స్థానిక మీడియా వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ ఖర్గ్‌తో పాటు ఆ దేశంలోని రహదారులు, రైల్వే వంతెనలపై భారీ దాడులు చోటుచేసుకున్నాయి. ద్వీపంలోని మిలిటరీ టార్గెట్లపైనా అమెరికా-ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించాయి. మార్చినెలలో కూడా అమెరికా ఓసారి ఈ ప్రాంతంలో దాడులు చేసింది.

### ఏంటీ ద్వీపం..?

పర్షియన్ గల్ఫ్‌లో ఖర్గ్ ఒక చిన్న ద్వీపం. ఇరాన్ తీరానికి 25-30 కి.మీ దూరంలో ఉండే ఇది.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకం. ఇరాన్ తమ చమురు ఎగుమతుల్లో 90 శాతం ఇక్కడి నుంచే నిర్వహిస్తోంది.



1986 నుంచి ఇక్కడ విదేశీ పెట్టుబడులు పెరగడంతో.. ఇరాన్ ఇంధన ఎగుమతులకు కీలకంగా మారింది. కాగా.. హర్మూజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. ఆ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు అగ్రరాజ్యం భారీగా బలగాలను మోహరించింది కూడా. అమెరికా భూతలదాడులకు దిగొచ్చన్న అంచనాలున్నాయి. వాటిని తిప్పికొట్టేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది.

### మా సహనం నశించింది: ఇరాన్

తాజా దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్-అమెరికాకు ఇరాన్ (×తీఖఅ) హెచ్చరికలు చేసింది. ఇన్నాళ్లు యుద్ధం ముగింపు గురించి ఓపికతో ఎదురు చూశామని..ఇక తమ సహనం నశించిందని ఐఆర్‌జీసీ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ సహా వాటి మిత్ర దేశాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. ఆయా దేశాలలోని మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని..చమురు, గ్యాస్ సరఫరాలకు ఏళ్ల తరబడి అంతరాయం కలిగిస్తామని హెచ్చరించింది.

# బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మోదాల కృష్ణంరాజు యాదవ్..

**దామరచర్ల మండలం.ఏప్రిల్ 7.(జనసముద్రం న్యూస్):**

మండల కేంద్రానికి చెందిన మోదాల కృష్ణంరాజు యాదవ్ బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు,అనంతరం మోదాల కృష్ణంరాజు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి,మండల ఇన్చార్జ్ అశోక్ రెడ్డి,జిల్లా నాయకులు ఈగ సైదారావు,బొచ్చు జానకి



రెడ్డి,సత్యనారాయణ,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మేష నాయక్,కూరాకుల ప్రభురావు,బయ్యా అరవింద్,నాగిరెడ్డి,నిమ్మల విజయ్ కుమార్, సాంబయ్య, జానయ్య, నరసింహ, బాబి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**కౌన్సిలర్.పాపిశెట్టి రాము**

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

మంగళవారం అమనగల్ పట్టణం లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయమని ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నవ చైతన్య కాలనీలో వార్డు ప్రజలతో కలిసి రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.12 లక్షలతో అండర్ డ్రైనేజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అధ్యయనం చేశారు. నిత్యం ప్రజల కోసమే జీవిస్తానని, వారి సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో శ్రీను నాయక్ మరియు కాలనీ వాసులు నరసింహ. రమేష్. నరసింహ. యాదమ్మ. ఈదయ్య. రాములమ్మ. తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పలపాడు లో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి మండలం,ఏప్రిల్7;**

మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 7 మంగళవారం 2026న వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల న్యాయశాఖ కమిటీ చైర్మన్ మరియు ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి అయినటువంటి శ్రీనివాస్ కళ్యాణ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి ప్రశాంత్, మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై రమేష్ బాబు, కార్యదర్శి పి. అనిల్ మరియు ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి బృంగ లక్ష్మీప్రసన్న, వెల్దుర్తి ఎస్ఐ పాల్గొన్నారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ... ప్రస్తుత గ్రూపులో పరుగుల ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ కీలకమని అందరూ ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి కాపాడుకోవడానికి ప్రాధాన్యతనివ్వాలని కోరారు అలాగే కార్యక్రమం పాల్గొన్నటువంటి అదనపు



జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ... ప్రస్తుతం వైద్యం అందరికీ ఖరీదైన అంశంగా మారిందని కాబట్టి వైద్య ఆరోగ్య అవసరాల దృశ్యం ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్య బీమా చేయించుకోవాలని తత్ఫలితంగా ఏదైనా ఆకస్మిక ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కుటుంబాలు ఇబ్బంది పడకుండా ఆదుకుంటుందని చెప్పారు అలాగే ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించినట్లయితే మన చుట్టూ ఉన్న పరిసరాలు ఆరోగ్యకరంగా ఉండే మనకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని చెప్పారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**చొప్పదండి, ఏప్రిల్ 07(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం ఆదేశాలతో చొప్పదండి క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 46 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కేక్ కట్టింగ్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస, కొలిమి కుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి, చిట్యాల పల్లి సర్పంచ్, వార్డ్ కౌన్సిలర్స్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల



వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్, ఒలుగొత్తుల సురేష్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాళ్ల గంగయ్య, ఉప సర్పంచ్ రాగం పెట్ రవీందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్, సింహాచలం ప్రభాకర్, ఖాజు, ఆకుల సురేష్ బోడిగె తిరుపతి, మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్, దొంగరి రమేష్, సామిడి శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగుడుకు బానిసై ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**శ్రీ సత్య సాయి జిల్లా, అమడగూరు మండలం, ఏప్రిల్ 7, 2026 (జనసముద్రం న్యూస్):**

అమడగూరు మండలంలోని గోపాల్ నాయక్ తండా గ్రామానికి చెందిన కుల్లాయి నాయక్ (39), తండ్రి కృష్ణ నాయక్, మద్యపానానికి బానిసై ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. సమాచారం మేరకు, కుల్లాయి నాయక్ ప్రతిరోజూ మద్యం సేవిస్తూ నిర్లక్ష్యంగా జీవించేవాడు. అతని భార్య నాగమణి (32) మంగళవారం రోజున జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలి పనికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కుల్లాయి నాయక్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటనలో మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న భార్య నాగమణి మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై గోపాలకృష్ణ కేసు నమోదు చేసి మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంఘటనలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాధాకృష్ణ గౌడ్ తదితర పోలీసులు పాల్గొన్నారు.

# జైస్వాల్ ధనాధన్..

# ముంబయిపై రాజస్థాన్ విజయం




గువాహటి: ఐపీఎల్ (ఖూా) 2026లో భాగంగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 27 పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 3 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (77లి; 32 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) చెలరేగాడు. వైభవ్ సూర్యవంశీ (39; 14 బంతుల్లో 1 ఫోర్, 5 సిక్స్‌లు) సత్తా చాటాడు. లక్ష్యఛేదనలో ముంబయి 123/9కి పరిమితమైంది. రూథర్‌ఫోర్డ్ (25), నమన్ ధీర్ (25), తిలక్ వర్మ (14) పరుగులు చేశారు. రికెల్టన్ (8), రోహిత్ శర్మ (5), సూర్యకుమార్ యాదవ్ (6), హార్దిక్ పాండ్య (9) నిరాశపర్చారు. రాజస్థాన్ బౌలర్లలో నంద్రీ బర్గర్, రవి బిష్ణోయ్, సందీప్ శర్మ రెండేసి వికెట్లు పడగొట్టగా.. జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే ఒక్కో వికెట్ తీశారు.






# లక్ష్య, సింధు సాధిస్తారా?



నింగ్బో (చైనా): ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌నకు రంగం సిద్ధమైంది. మంగళవారం ప్రారంభమయ్యే ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో స్టార్ క్రీడాకారులు లక్ష్యసేన్, పి.వి.సింధుల సారథ్యంలో భారత్ తన అదృష్టం పరీక్షించుకోనుంది. ఆసియా టోర్నీ సింగిల్స్‌లో 61 ఏళ్ల క్రితం భారత్‌కు స్వర్ణం లభించగా.. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని లక్ష్య, సింధు భావిస్తున్నారు. 1965లో దినేశ్ ఖన్నా పురుషుల సింగిల్స్‌లో భారత్‌కు పసిడి అందించాడు. ఇటీవల ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచిన లక్ష్యసేన్.. ఈ టోర్నీలో భారత్‌కు మరో బంగారు పతకం అందించాలని ఉవ్విళ్లూరుతున్నాడు. తొలి రౌండ్లో లీ చ్యుక్ యూ (హాంకాంగ్)తో లక్ష్య తలపడనున్నాడు. లో కీన్ యూ (సింగపూర్)తో కిదాంబి శ్రీకాంత్, లీ షై ఫెంగ్ (చైనా)తో ఆయుష్ శెట్టి, క్వాలిఫయర్‌తో హెచ్.ఎస్.ప్రణయ్ పోటీపడనున్నారు. మహిళల సింగిల్స్‌లో వాంగ్ లింగ్ చింగ్ (మలేసియా)తో సింధు తన పోరాటాన్ని ప్రారంభించనుంది. సుపనిద (థాయ్‌లాండ్)తో ఉన్నతి హుడా, లెట్షానా (మలేసియా)తో తన్విశర్మ, బుసానన్ (థాయ్‌లాండ్)తో మాళవిక బాన్సోద్ తలపడనున్నారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి జోడీ టోర్నీ నుంచి తప్పుకొంది. సాత్విక్ భుజం గాయంతో బాధపడుతుండటంతో భారత జోడీ వైదొలగక తప్పలేదు. మహిళల డబుల్స్ తొలి రౌండ్లో లువో యి- వాంగ్ టింగ్ (చైనా) జంటతో గాయత్రి గోపీచంద్- ట్రీసా జాలీ జోడీ పోటీపడనుంది.



## చెన్నకేశవుడికి ప్రత్యేక పూజలు..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 07**
పల్నాడు ప్రజల ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం స్వామివారిని ఎమ్మెల్యే జూలకంటి దంపతులుదర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో ఆలయ ప్రదక్షణ చేసి, గర్భాలయంలో దీరిన స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వేద పండితుల వేదాశీర్వచనాలతో ఘనంగా దంపతులను ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరునాళ్ల సమయంలో దాతల సేవలు అభినందనీయం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 07**
పల్నాడు ప్రజలు ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా దశాబ్దాలుగా భక్తులకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు. మంగళవారం పట్టణంలో పల్నాడు బ్రహ్మనాయుడు కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్ నందు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జుల ఆధ్వర్యంలో స్థానిక వడ్డె ఓబన్న సెంటర్ వద్ద ఏర్పాటుచేసినఅన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. భక్తులకు, పాదుచారులకు అన్నప్రసాదాలను స్వయంగా వడ్డించి అందజేశారు.
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం కలిసి పని చేద్దాం







**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్07**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చింతలపూడి అర్బన్ హెల్త్ సెంటర్ లో వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన ప్రారంభిస్తూ విజ్ఞానానికి అండగా నిలుద్దాం! ఆరోగ్యం కోసం కలిసి పని చేద్దాం!!
అనే నినాదంతో అందరూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఆరోగ్యం మే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలన్నారు
ప్రజారోగ్య పరిరక్షణకు అందరూ సమిష్టిగా పనిచేయాలని ప్రభుత్వ పరంగా అన్ని విధాల చర్యలు చేపడతామని ప్రజలు సామాజిక బాధ్యతతో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో ఈపిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ గీత ,కూటమి నాయకులు కార్యకరలు, ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు

## ముమ్మరంగా పారిశుధ్య పనులు
## మురుగు కాలువలోని చెత్తను తొలగించిన సర్పంచ్ కొండల్ యాదవ్

**వెల్దండ,ఏప్రిల్,08(జనసముద్రం న్యూస్)**
గ్రామంలోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని చూసి చలించిపోయిన సర్పంచ్ పారిశుద్ధ్య సిబ్బందికి సహాయంగా తానే స్వయంగా మురికి కాల్వలను శుభ్రం చేసిన సంఘటన పోతేపల్లి లో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పోతేపల్లి గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ళ కొండల్ యాదవ్ అపరిశుభ్రంగా ఉన్న మురుగు కాలువలను శుభ్రపరిచారు. నూతనంగా ఏర్పాటుచేసిన అండర్ డ్రైనేజీకి అనుసంధానం చేసే భాగంలో అడ్డుగా ఉన్న మురుగును తొలగించేందుకు పారిశుద్ధ్య కార్మికులకు సహాయం అందించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**




మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ..గ్రామంలోనెలకొన్న సమస్యలను క్రమానుగతంగా పరిష్కరిస్తామని చెప్పారు.

## పేదవాడి ఇంటి స్థలం పై అక్రమార్జన



**ఇరగవరం ఏప్రిల్ 07 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో గత వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో కొంతమంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పేరట ఒక్కొక్క లబ్ధిదారుల దగ్గర 40,000 వేల రూపాయలు తీసుకుని స్థలాలు ఇవ్వకుండా మోసం చేశారని లబ్ధిదారులు ఆందోళన చేస్తున్నారు.
ఈ సందర్భంలో మహిళలు తమ బాధను మీడియాకు తెలియజేశారు అనంతరం సిపిఎం పార్టీ గ్రామ సెక్రెటరీ ఇల్లింద్రపత్తి సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ఇలా ప్రజల దగ్గర డబ్బులు తీసుకొని స్థలాలు ఇవ్వకుండా వారిని మోసం చేయడం అనేది చాలా ఘోరమని వెంటనే గత ప్రభుత్వంలో మోసపోయిన ప్రజలకు ఈ కూటమి ప్రభుత్వంలో అయిన స్థలాల లబ్ధిదారులకు స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ గ్రామ సెక్రెటరీ ఇల్లింద్రపర్తి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నీలాపు ఆంజినేయులు, సిఐటియు మండల కమిటీ సభ్యులు నీలాపు యేసు, డి వై ఎఫ్ ఐ నీలాలు చిన్ని, సిపిఎం సీనియర్ కామ్రేడ్ కాకిపల్లి రామారావు, సిపిఎం పార్టీ సాధుభూతులు పెనుమచ్చ నజిర్ రాజు మహిళలు పాల్గొన్నారు.

## శేరేపాలెం గ్రామంలో పశు ఉచిత వైద్య శిబిరం ప్రారంభం
## పశుసంరక్షణపై ఎమ్మెల్యే, ఇన్ఛార్జ్ కీలక సూచనలు








**మొగల్తూరు ఏప్రిల్ 7**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
మొగల్తూరు మండలం శేరేపాలెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారాలని, పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సరైన పోషణ, సమయానుకూల వైద్య సేవలు అందిస్తేపాల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు, పశుపోషకులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పశువుల ఆరోగ్య సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతాయని, రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పాల ఉత్పత్తి పెరగడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. పశుసంరక్షణలో శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని రైతులకు సూచించారు.
ఈ శిబిరంలో గ్రామంలోని పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు మరియు సబ్సిడీపై దాన అందజేశారు.
ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు, మొగల్తూరు మండల టిడిపి అధ్యక్షులు గుబ్బల నాగరాజు, గ్రామ సర్పంచ్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నీటి సంఘం అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి








- ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు.....
- స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్న.....
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్ జిల్లా, ప్రతినిధి ,ఏప్రిల్ 07( జన సముద్రం న్యూస్):-**
మంగళవారం,ప్రపంచఆరోగ్యదినోత్సవంసందర్భం గాహవేలీఘనాపూర్ మండలంలోని సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
పలు ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. "తొగెథెరు ఫోర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్ " అనే థీమ్‌ను ప్రస్తావిస్తూ, ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యాధుల లేమి మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక సంక్షేమం కలగలిపిన సమగ్ర స్థితి అని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సమతుల ఆహారం తీసుకోవడం, నియమిత వ్యాయామం చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లను తప్పనిసరిగా అలవరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించి, మిల్లెట్ ఆహారం, పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిగణించాల్సిన అవసరం ఉందని, ఒత్తిడి, ఆందోళనలను తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం వంటి పద్ధతులను అనుసరించాలని తెలిపారు.
సీజనల్ వ్యాధులు, జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.
అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.
ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ ,స్థానిక సర్పంచ్ , పిహెచ్సి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జగ్గాసాగర్ పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బందికి సత్కారం చేసిన సర్పంచ్ పుల్ల సాయి గౌడ్

**<u>ఉత్తమ సేవలందించిన వైద్యులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ చేతుల మీదుగా పురస్కారాలు</u>**

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 07 :**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి)లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిని జగ్గాసాగర్ గ్రామ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ సత్కరించారు. గ్రామ ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు పీహెచ్‌సీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఉత్తమ వైద్యురాలు గా డా. తాటిపర్తి శివాని గారిని సత్కరించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తున్నందుకు ఆమెను ప్రశంసించారు.
అదేవిధంగా ఉత్తమ ఏఎన్ఎం గా ఎన్. ప్రియదర్శిని గారికి పురస్కారం అందజేశారు. అలాగే గ్రామాల్లో



ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేస్తూ కృషి చేస్తున్న ఆశా కార్యకర్తలకు కూడా అవార్డులు ప్రదానం చేశారు. రంగారావుపేటకు చెందిన సిలువేరి మమత మరియు కొండ్రికార్ల గ్రామానికి చెందిన చిలువేరి రేఖగార్లు ఉత్తమ ఆశాకార్యకర్తలుగా ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పీహెచ్‌సీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు.
కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,11వ వార్డు సభ్యులు రాజేశం ,పీహెచ్‌సీ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందజేయడం పట్ల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

## త్రైత శకం 48 కాలసూచిక ఆవిష్కరణ

- ఆధ్యాత్మిక అంశాలతో సమగ్ర కాలసుచిక విడుదల
- ఆవిష్కరించిన ఆర్ టీ ఐ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షులు స్రవంతి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 07,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందు్న వేదిక ప్రబోధ సేవ సమితి అధ్యకులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ...
హైదరాబాద్ రవీంద్రభారతిలో సమాచార హక్కు చట్ట సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులతో కలిసి త్రైత శకం 48 కాలసూచికను ఆవిష్కరించారు అని హిందూ జ్ఞాన వేదిక ప్రభుదా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు.
**ఆధ్యాత్మిక విషయాల సమగ్ర వివరణ**
ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, కాలసూచికలో ఆధ్యాత్మిక అంశాలను సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ






ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం ఇందులో విశదంగా వివరించబడిందని పేర్కొన్నారు.
**యుగాది ఉగాది వివరణ ప్రత్యేకత**
జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ, "యుగాది" అనే పదం "ఉగాది"గా మారిన విధానాన్ని అర్థవంతంగా వివరించారని తెలిపారు.
9 తెలుగు సంప్రదాయ కాలమానం ప్రతిబింబం
చైత్రమాసం నుండి ఫాల్గుణమాసం వరకు తెలుగు సంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా ఈ కాలసూచిక రూపొందించబడినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడి ప్రజాస్వామ్య విలువలపై దాడి:
# ముప్పిడి నాగేశ్వర రెడ్డి తీవ్ర ఆగ్రహం.



రెడ్డిగూడెం, ఏప్రిల్ 7: జనసముద్రం న్యూస్ ప్రతినిధి (జి అశోక్)
హైదరాబాదులోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని మైలవరం ప్రాంత ప్రముఖ నాయకుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఖండించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**
మీడియాపై దాడులు చేయడం అనేది పత్రికా స్వేచ్ఛను అణచివేయడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే ప్రమాదకర చర్య అని మండిపడ్డారు. విమర్శలను తట్టుకోలేని వైకాపా నాయకులు హింసకు దిగడం వారి అసహన రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.
ప్రజాస్వామ్యంలో మాట స్వేచ్ఛకు గౌరవం ఇవ్వాల్సిన వారు, మీడియా సంస్థలపై దాడులు చేయడం అత్యంత అనుచితమని ఆయన విమర్శించారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే సంకేతాలన్నారు.
గతంలోనూ మీడియాపై ఆంక్షలు, ప్రతిపక్షాలపై దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసిన చరిత్ర వైకాపాదేనని గుర్తుచేస్తూ, ఇప్పుడు మళ్లీ అదే విధానాన్ని కొనసాగించడం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు.
మీడియాను బెదిరించి నిజాలను దాచిపెట్టాలనే ప్రయత్నాలు ఎప్పటికీ సఫలం కావని, ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని హెచ్చరించారు.
ఇటువంటి దాడులను ప్రతి ప్రజాస్వామ్యవాది ఖండించాలని పిలుపునిస్తూ, మీడియాపై దాడులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

# అప్పుల భారంతో రైతు ఆత్మహత్య



జనసముద్రం ఎమ్మిగనూరు న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 7
నందవరం మండల పరిధిలోని జోహారాపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. అప్పుల భారాన్ని తట్టుకోలేక శ్రీనివాసరెడ్డి (47) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ రెడ్డి గత కొంతకాలంగా వ్యవసాయం చేస్తూ అప్పుల్లో కురుకుపోయాడు. వరుసగా పంటలు నష్టపోవడం, తీసుకున్న అప్పులు పెరుగుతుండడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో నిరాశకులోనై ఇంటివద్దె పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన గ్రామ ప్రజలను కలచివేసింది సమాచారం అందుకున్న నందవరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల స్పందన శ్రీనివాసరెడ్డి మంచి రైతు, కానీ అప్పులు అధికమయ్యాయి. ప్రభుత్వం రైతులకు తక్షణ సహాయం అందించాలి. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై పెరుగుతున్న అప్పుల భారం, పంట నష్టాలు వంటి సమస్యలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఆర్థిక సహాయం మద్దతు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

# గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు
# భద్రాద్రి కొత్తగూడెం టీవీవీపీ ఆసుపత్రులకు అత్యధిక అవార్డులు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్:07 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :
ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రకటించిన అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది జిల్లా డీసీహెచ్ఎస్ డా రవి బాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్ (౧ఎవూ) ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా మంగళవారం అవార్డుల ప్రదానం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగింది ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా కమిషనర్ ఫ్యామిలీ & హెల్త్ సంగీత టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు విభాగాధిపతులు పాల్గొన్నారు
ఈ అవార్డులు అందుకున్న వారిలో జఃజ పాల్వంచకు చెందిన డా శైలేష్ కుమార్ (జూూా-ఆర్థో) డా. పి. రామ్ ప్రసాద్ (ఙ్జూ-అనస్తీషియా) ఏరియా హాస్పిటల్ భద్రాచలంనుంచిడా క్రపా విజయ్(ఙ్జూ-పెడియాట్రిక్స్) నర్సింగ్ ఆఫీసర్ కృష్ణవేణి ూదీూూ సేవలలో ఎ వెంకట రావు (98%) అలాగే ల్యాబ్ సేవల విభాగంలో భద్రాచలం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ కృష్ణ ఉన్నారు ఏరియా హాస్పిటల్ మనుగూరు




నుంచి నర్సింగ్ ఆఫీసర్ మానస సీఎంఎస్ ఇంచార్జ్ ఫార్మాసిస్ట్ గ్రేడ్× ఏ శారధ అవార్డులు అందుకున్నారు అదనంగా భద్రాచలం మనుగూరు చర్ల వంటి గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా విభాగంలో డీ సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవి బాబు మూడు అవార్డులు ఆయా సూపరింటెండెంట్లు అయిన రామ కృష్ణ గౌరీప్రసాద్ సాయి వర్ధన్ లతో కలిసి అందుకున్నారు
జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా ఈ అవార్డులు గిరిజన ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు
# ఆరోగ్య అవగాహన కార్యక్రమం






రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7
ప్రపంచం ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య సేవా సంఘం సంస్థ ఆధ్వర్యంలో యూపీహెచ్సి ఎస్ న్ కాలనీ, కొత్తపల్లి, వాల్మీకిస్ట్రీట్ , గాలివీడు పీహెచ్ టీ సుండుపల్లి పీహెచ్ హాస్పిటల్స్ అక్కడి మెడికల్ ఆఫీసర్స్ మరియు స్టాఫ్ తో కలిసి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకున్నాము.ప్రజల ను ఉద్దేశించి ఆరోగ్య విషయాలు పైన ఈ మీటింగ్స్ నందు అక్కడి మెడికల్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది డాక్టర్స్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇక్కడున్న ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహనా, ఆచరణలో ఉండేలా ప్రతి ఫ్యామిలీ కేరింగ్ తీసుకొని ఉండాలి ఈరోజు లో "ఆరోగ్యమే మహాభాగ్యం - ఆరోగ్యకరమైన అలవాట్లతో, దృఢ సంకల్పంతో శక్తివంతమైన జీవితాన్ని గడుపుదాం."ఆరోగ్యమే నిజమైన సంపద" "ముందుగా మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోండి, తర్వాత మిగిలిన పనులన్నీ చేయండి"ప్రతి రోజు వ్యాయామం - ఆనందమయ జీవనం.మంచి ఆరోగ్యం - సంపూర్ణ జీవితశీ"ఆరోగ్యమైన శరీరం, ప్రశాంతమైన మనసు.మంచి ఆహారం, మంచి ఆలోచనలు, కలిగి ఉండాలి అని తెలిపారు ఆరోగ్య విషయాలు పైన కొన్ని స్లోగన్స్ లతో ప్రెవేన్షన్ యూనిట్ స్టాఫ్ పలకడం జరిగింది.ఆరోగ్యమే సంపద.ఆరోగ్యమే ఆనందం.ఆరోగ్యమే జయం.ఆరోగ్యమే మహాభాగ్యం, అని ఈరోజు లలో ఆరోగ్యం పట్ల అవగాహనా ప్రజలకు చాలా అవసరం ఆరోగ్యం లేని మనిషి జీవితంలో ఏది సాధించలేడు అని ప్రజలకు అవగాహనా చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన్ కుమార్ ,మనోజ్ కుమార్, నవీన్ కుమార్, దిలీప్ కుమార్, ఫర్హానా అబ్దుల్ జాఫర్ యూపీహెచ్ పీహెచ్ ం నుండి స్టాఫ్ ప్రజా చైతన్య సేవ సంఘశీ ఓ ఆర్ స్ సుహాసిని, విజయలక్ష్మి, అలేఖ్య, చంద్రకళ, అంజనమ్మ పి ఈ లు మల్లికా, అంజమ్మ, జయలక్ష్మి, వరలక్ష్మి , అనిత, వెంకటలక్ష్మి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసిన కన్నా.

మైలవరం, ప్రతినిధి (జి అశోక్ )
ఏప్రిల్ 7: జనసముద్రం న్యూస్
ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను గురజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) మంగళవారం ఏర్పాటు చేశారు. ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పాదచారులతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే వారి సౌకర్యార్థం వారి దాహార్తిని తీర్చేందుకు సంబంధిత శాఖల అధికారులు అడిగినదే తడవుగా చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.
మైలవరం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద, మండల పరిషత్ కార్యాలయం వద్ద, పోలీస్ స్టేషన్ వద్ద ఈ చలివేంద్రాలను గురజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కోడూరు మనోజ్ కుమార్ సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాలను తాసిల్దార్ కార్యాలయం వద్ద



తహసిల్దార్ అబ్దుల్ దరియా, మండల పరిషత్ కార్యాలయం వద్ద ట్రస్ట్ చైర్మన్ కన్నా, పోలీస్ స్టేషన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ కొత్తూరు కిషోర్ బాబు ప్రారంభించారు. ప్రారంభ సందర్భంగా ఆయా చలివేంద్రాల వద్ద మజ్జిగను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా గురజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడూరు మనోజ్ కుమార్ కన్నా మాట్లాడుతూ ప్రస్తుత వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని పాదచారులు మరియు ఆయా ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే వారి




దాహార్తిని తీర్చేందుకు ఆయా శాఖల అధికారులు కోరిన మీదట చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలివేంద్రాలు ఏర్పాటుతోపాటు ప్రతిరోజు ఆయా చలివేంద్రాలకు చల్లని మినరల్ వాటర్ ను సరఫరా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అడిగినదే తడవుగా చలివేంద్రాలను ఏర్పాటు చేసిన కోడూరు మనోజ్ కుమార్ (కన్నా)కు ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పాదచారులు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో మన దేశాన్ని అభివృద్ధి చేద్దాం,

జనసముద్రం న్యూస్,సేవాగ్రాం,(విశాఖ బ్యూరో),
సర్వోదయ శిక్షణ శిబిరం మూడవ రోజు తరగతులు ఇరాన్ ఇజ్రాయెల్ అమెరికా,యుద్ధంలో మరణించిన వారికి మెడికల్ చౌక్ ప్రాంతంలో నివాళి అర్పించారు,,అనంతరం రాజ్యాంగం పరిరక్షణ అనే అంశం పై గ్రూపు చర్చలతో ప్రారంభమైనవి,,గ్రూప్ చర్చలో తాము చర్చించిన అంశాలను గ్రూపు నాయకులు చదివి వినిపించారు, అనంతరం అవినాష్ కక్కడే భారత దేశ ఇతిహాసం రాజ్యాంగం పై ప్రభావం అనే అంశం పై ప్రసంగించారు,,భారత దేశంలో ముందుగా మొహంజాదారో హరప్పా నాగరికత మొదటగా మనదేశంలో విలసిల్లింది,,అని చెప్పారు,అనంతరం మనదేశానికి ఆర్యులు ఒచ్చారు,,అప్పటినుంచే మనదేశంలో ఆర్య సంస్కృతి, వైదిక మతం,మను సంస్కృతి,మొదలయ్యింది,,అనేక మూఢనమ్మకాలు అంధ విశ్వాసాలు ఎక్కువగా ఉండేవి అని చెప్పారు,, అనంతరం దేశంలో రాజు ల పాలన మొదలయ్యింది అని చెప్పారు,,
మగధ సామ్రాజయం,మౌర్య సామ్రాజ్యం, గుప్తులు, చోళులు,చాణక్యులు,రాజపుత్రులు,సుల్తాన్లు, మొఘలులు,,



తదితరులు మన దేశాన్ని పరిపాలించారు,,
అనంతరం మన దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించారు అని చెప్పారు,,బ్రిటిష్ వారితో గాంధీ నాయకత్వం లో పోరాటం చేసి స్వాతంత్రం తెచ్చుకున్నాం అని చెప్పారు,,
1947లో మన దేశానికి స్వతంత్రం వొచ్చింది అని చెప్పారు,1950లో సంపూర్ణ స్వతంత్రం వొచ్చింది అని చెప్పారు,,మన దేశం రిపబ్లిక్ గా అవతరించింది అని చెప్పారు,,అప్పటినుంచి మన దేశంలోరాజ్యాంగం వొచ్చింది అని చెప్పారు,చట్టాలు హక్కులు మన దేశంలోకి వాడుకలోకి వొచ్చాయి అని చెప్పారు,,,మన దేశంలోని చట్టాలు హక్కులు కోసం వివరించారు,,తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి షేక్ హుస్సేన్ సర్వోదయ లక్ష్యాలు కోసం సర్వోదయ అంతిమ లక్ష్యాలు కోసం వివరించారు,, గ్రూప్ చర్చలు సందర్భముగా రాజమండ్రి సర్వోదయ నాయకులు,ఇండెక్స్ చైర్మన్ కలపాల శేష గ్రూప్ చర్చలు సందర్భముగా అంబేద్కర్ సేవలను ఘనంగా తెలుగులో కొనియాడారు,,
విశాఖపట్నం సర్వోదయ సభ్యులు మహేంద్ర హిందీలో అనువదించడం జరిగింది,,సర్వోదయ నాయకులు కలపాల శేష నీ అభినందించారు,,
వారణాశి నాయకులు రామ్ ధీరజ్ భాయ్ సర్వోదయ ఆధ్వర్యంలో ప్రజల కోసం జరిగిన పోరాటాలను వివరించారు,,
గాంధీ కుటీర పర్యవేక్షకులు వివ గుప్తా,గాంధీ సేవాగ్రం ఆశ్రమములో గాంధీ రోజువారీ దినచర్యను వివరించారు,
ఈ కార్యక్రమంలో అవినాష్ కక్కడే,చందన పాల్,అరవింద్భాయ్,భూపేష్,ధీరజ్,భజరంగ్,మరియు ఇతర రాష్ట్రాలనుంచి వొచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు,,

# అన్నదానం ఆధ్యాత్మిక సేవలో అగ్రగామి టిటిడి

- ఒంటిమిట్ట కల్యాణోత్సవం రోజున 1.25 లక్షల భక్తులకు అన్నప్రసాదం
- 10 రోజుల్లో 3.20 లక్షల మందికి వితరణ

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 7:
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్నఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి భక్తులకు విశేషంగా అన్నప్రసాదాలను అందించి తన సేవా స్ఫూర్తిని మరొకసారి చాటుకుంది. ముఖ్యంగా ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా 1.25 లక్షల పైచిలుకు భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేయడం విశేషం.
శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని తిలకించేందుకు ఒంటిమిట్టకు తరలివచ్చిన ప్రతి భక్తుడికి అన్నప్రసాదం అందేలా టిటిడి సమగ్ర ఏర్పాట్లు చేసింది. ఆలయ సమీపంలోని అన్నప్రసాద వితరణ కేంద్రంతో పాటు కల్యాణ వేదిక వద్ద ఉద్యోగుల సౌకర్యార్థం కేంద్రాన్ని ఏర్పాటు చేసి సమర్థవంతంగా పంపిణీ చేశారు.
కల్యాణోత్సవం రోజున భక్తులకు పులిహోర, రవ్వ



కేసరి, మైసూర్ పాక్, కారాలు, బిస్కెట్ ప్యాకెట్, అరటిపండు, వాటర్ బాటిల్, టెట్రా ప్యాకెట్, మజ్జిగలనుఒకే బ్యాగ్‌లో అందజేసి సౌకర్యవంతమైన సేవను అందించారు.
అదేవిధంగా బ్రహ్మోత్సవాల మొత్తం కాలంలో ప్రతిరోజూ భక్తులకు ఉదయం పొంగలి, ఉప్మా, సాంబర్, చట్నీ, మధ్యాహ్నం, రాత్రి సమయాలలో అన్నం, చెక్కెర పొంగలి, కూర, చట్నీ, సాంబర్, రసం, మజ్జిగలను వడ్డించారు.
మార్చి 27 నుండి ఏప్రిల్ 5 వరకు రోజువారీగా వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాలు అందించగా, వివరాల ప్రకారం మార్చి 27న



30,700, 28న 22,900, 29న 23,900, 30న 22,300, 31న 26,500, ఏప్రిల్ 1న అన్నప్రసాదాలు 40 వేలు, కల్యాణోత్సవం సందర్భంగా గ్యాలరీలలో 85 వేల మంది, ఏప్రిల్ 2న23,500,3న18,450, 4న 15, 350,5న 11, 400మందిభక్తులుఅన్నప్రసాదాలనుస్వీకరించారు.
ఈ విధంగా మొత్తం 10 రోజుల్లో దాదాపు 3.20 లక్షల మంది భక్తులు టిటిడి అన్నప్రసాద సేవలను స్వీకరించారు.
భక్తుల సేవే పరమావధిగా టిటిడి నిర్వహించిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తుల ప్రశంసలను అందుకుంది.

# ప్రశ్నిస్తే దాడులా..? ఏ బి న్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి యత్నం
# దుర్మార్గం : సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7
హైదరాబాద్‌లోని ఏ బి న్ - ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడికి యత్నించడం తీవ్రంగా ఖండనీయమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.
ఈ సందర్భంగా రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూడ
వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను మీడియా ప్రశ్నిస్తే దాడులకు దిగడం వైసీపీ రాక్షస స్వభావాన్ని బయటపెడుతోందని మండిపడ్డారు.
అమరావతి రాజధాని విషయంలో వైసీపీ ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి నుంచి వెనక్కి నెట్టారని, ఈ అంశంపై మీడియా నిజాలు బయటపెడితే వైసీపీ నేతలు జీర్ణించుకోలేక దౌర్జన్యానికి దిగుతున్నారని తెలిపారు.
ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని, దాని గొంతు నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు.
ప్రశ్నలకు సమాధానం చెప్పలేని వైసీపీ నేతలు రౌడీ



మూకలతోకలిసి దాడులకు దిగడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమని విమర్శించారు.
వైసీపీకి ఉన్న రౌడీ సంస్కృతి ఈ ఘటనతో మరోసారి బట్టబయలైందని, తమ సొంత మీడియా ద్వారా ఇతరులపై ఆరోపణలు చేస్తూడ తమ తప్పులను ఎత్తిచూపిన వారిపై దాడులకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు.
ఈ ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూడ
తప్పు చేసినవారు చట్టం నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని హెచ్చరించారు.
అలాగే మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు టీడీపీ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీ మూర్ఖత్వాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# పల్నాటి వైభవానికి ప్రతీక చెన్నకేశవుడి రథోత్సవం..!



- ప్రశాంత వాతావరణంలో పల్నాడు అభివృద్ధిని సాధించాలి ..!
- రథోత్సవాన్ని ప్రారంభించిన ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి...
- జై చెన్నకేశవ అంటూ మార్మోగిన మాడవీధులు..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 07**
అలనాటి పల్నాటి వైభవానికి ప్రతీక చెన్నకేశవుడి రథోత్సవం అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. మంగళవారం స్వామివారి తిరనాళ్ల మహోత్సవం సందర్భంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటితో పాటు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామి వారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేదపండితుల వేదాశీర్వచనాలతో ఇరువురును ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం సనాతన సాంప్రదాయ బద్ధంగా శతాబ్దాలుగా నిర్వహిస్తున్న దివ్య రథోత్సవాన్ని వారు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పల్నాడు ఉన్నతమైన అభివృద్ధిని సాధిస్తోంది అని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనుకబడిన ఎగువ పల్నాడు ప్రాంతమైన మాచర్లకు అనేక అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పుకొచ్చారు.
అనంతరం ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని రంగాలు ప్రగతి పథంలో ముందుకు వెళ్తున్నాయని వివరించారు. చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి ఇప్పటికి నిధులు కేటాయించామని త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

## రూ.20 లక్షల రూపాయల శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నూతన దేవాలయం ఏర్పాటు





**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7**
రామాపురం మండలం, కల్పనాయినచెరువు గ్రామంలోని మూలపల్లి లో శ్రీ సీతారామ లక్ష్మణ స్వాముల నూతన గుడిని ప్రారంభించి,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
ఈ సందర్భంగా మాట్లాడుతూ,
దేవాలయాలు గ్రామీణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు.నూతన ఆలయ నిర్మాణంతో గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మరియు మండల టిడిపి నాయకులు చంద్రమౌళి, రేఖం బ్రదర్స్, సహదేవా రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి మరియు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి సహాయ నిధి 8 లక్షల రూపాయలు అందజేత.



**నెల్లూరు , జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7**
వింజమూరు మండలం నడిమూరుకు చెందిన యత్తుపు భాస్కర్ రెడ్డి అనారోగ్య సమస్యతో బాధపడుతూ, అత్యవసర వైద్య చికిత్స అవసరమైన పరిస్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో భారీగా పెరుగుతున్న వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితిలో యత్తుపు భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ ని సహాయం కోరగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. అనంతరం సంబంధిత అధికారులతో చర్చించి సహాయ నిధి మంజూరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపించారు.
దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 8 లక్షల రూపాయలను ముందస్తు వైద్య ఖర్చుల కోసం మంజూరు చేయించడం జరిగింది. ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా హామీ పత్రమును అందిచారు
ఈ సందర్భంగా యత్తుపు భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సమయోచిత స్పందన వల్ల తమకు ఎంతో ఊరట లభించిందని పేర్కొన్నారు.

# ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ విజయవంతానికి చర్యలు

## నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 7 జనసముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు నుడా కార్యాలయంలో ప్రతి ఒక్కరు ఎల్ఆర్ఎస్ ను సిరియస్ గా తీసుకోవాలన్న చైర్మన్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు మంత్రి నారాయణ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్లతో సమావేశమైన కోటంరెడ్డి ల్యాండ్ రెగలైజేషన్ స్క్రీం ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. అక్రమ లేఅవుట్లు, అనధికారిక భూములను చట్టబద్ధం చేయడానికి ఇదో మంచి అవకాశం అన్నారు.. నెల్లూరు కందుకూరు ఆత్మకూరు కావలి మున్సిపల్ కమిషనర్లతో కూడా కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వైస్ చైర్మన్ మొగలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ మాట్లాడారు.ఎల్ఆర్ఎస్ పై అవగాహన కల్పించేందుకు, దాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు
పనిచేయాలన్నారు.. వార్డ్ ప్లానింగ్ అధికారులు కొత్తగాఉండడంతోకొంతమేరజాప్యం జరుగుతోందని తన దృష్టికీ వచ్చిందని.. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు కమిషనర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తామని . ఎల్ఆర్ఎస్ ను విజయవంతంగా నిర్వహించాలని కోటంరెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ కష్టపడితేనే
ఈ పథకాన్ని విజయవంతం చేయొచ్చన్నారు.
ఈ కార్యక్రమంలో కమిషనర్లతో పాటు నూడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## శ్రీ మహాయోగి లక్ష్మమ్మ డిగ్రీ కళాశాలలో డిఎస్పీ భార్గవి మేడమ్






**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 7 ఎమ్మిగనూరు**
శ్రీ మహాయోగి లక్ష్మమ్మ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ భార్గవి మేడమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల విద్యార్థిని,విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని తెలిపారు. మొబైల్ మరియు సోషల్ మీడియాను అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించి చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు, మరియు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.
అలాగే విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళా విద్యార్థినీలను ధైర్యంగా చదువుకుని తమ లక్ష్యాలను సాధించాలని, చదువుతో పాటు స్వీయ రక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మొబైల్ మరియు సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించాలని, వ్యక్తిగత వివరాలుపంచుకోవద్దని,అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, గురువులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు.
ధైర్యంగా ముందుకు సాగుతూ చదువుతో మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, మంచి ప్రవర్తనతో కుటుంబానికి మరియు సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులు మరియు విద్యార్థినిలకు డిఎస్పీ భార్గవి మేడమ్ సూచించారు.

# ఒంటిమిట్టలో ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు జన్మదిన వేడుకలు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 7:**
ఒంటిమిట్ట మండల పరిధిలోని బిజెపి కార్యాలయం నందు ఒంటిమిట్ట సీనియర్ నాయకులు చెరువు ఆయకట్టు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి బాల రాజు శివరాజు బిజెపిసీనియర్ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు 48వ సంవత్సరం పుట్టినరోజు వేడుకలు ఒంటిమిట్టలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయడం జరిగింది. గంగిరెడ్డి మాట్లాడుతూ ఒంటిమిట్ట కోదండ రామయ్యఆశీస్సులు ఎల్లవేళలా ఆయనకు ఉండాలని ఆకాంక్షించారు
ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్త లు దేరంగుల రామయ్య ఎస్ వి ప్రతాప్ రెడ్డి నాగరాజు వేణు గోపాల రాజు సుబ్బరామయ్య పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలని

## ఏఈ హరినాద్ ను కోరిన పోలిరెడ్డి సుబ్బారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7**
లక్కిరెడ్డి పల్లె మండల పరిధిలోని దేవళంపల్లి గ్రామంలో నివాస గృహాల పైనుంచి ప్రమాదకరంగా 11కేవీ విద్యుత్ లైన్లు వెళ్తుండటంపై స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మంగళవారం లక్కిరెడ్డిపల్లి విద్యుత్ శాఖ ఏఈ హరినాథ్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. జనావాసాల మధ్య ఇలాంటి హైటెన్షన్ వైర్లు ఉండటం నిబంధనలకు విరుద్ధమని, తక్షణమే వాటిని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశం కావడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ప్రమాదం జరగకముందే విద్యుత్ లైన్లను మారుస్తాం అని విన్నవించారు.
ఈ కార్యక్రమం లో హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రాజు, బడుగు వాసు, పఠాన్ సాదుల్ల, రవి ఆచారి, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి, గురుమూర్తి, మాజీ డీలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వైద్య మరియు యోగా శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్




**(జన సముద్రం )(నాయక్ )(రాజుపాలెం ): మండలం**
కోట నెమలిపురి గ్రామంలోని సచివాలయం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి మరియు శ్యాం ప్రసాద్ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో వైద్య శిబిరము యోగా శిబిరం నిర్వహించడం జరిగింది డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారని ఈ సంవత్సరం ఆరోగ్యం కోసం విజ్ఞానంతో కలిసి నిలబడదాం ఇతివృత్తాన్ని ఎంచుకోవడం జరిగిందని యోగా ధ్యానము ప్రాణాయామము ప్రతిరోజు చేస్తే ఆరోగ్యంగా ఉంటామని మరియు రోజువారి పనులు చేసుకోవడానికి ఆరోగ్యంగా ఉండడానికి యోగ సహాయ పడుతుందని ఈరోజు ఉరుకుల పరుగుల జీవితంలో జీవనశైలి మార్పుల వలన హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్ వలన నిద్ర సరిగా పట్టకపోవడం మానసిక ఆరోగ్యం చెడిపోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి యోగ ధ్యానము ప్రాణయామము చేయ చేయటం వలన నిద్ర సరిగ్గా పడుతుందని హార్మోన్లు సరిగా పనిచేస్తాయని మానసిక ఆరోగ్యంగా ఉండి రోగనిరోధక శక్తి పెంచడానికి సహాయపడుతుందని శరీరాన్ని మనసును ప్రశాంతంగా ఉంచుతుందని తెలియపరచి అక్కడికి వచ్చిన వారికి వైద్య శిబిరం మరియు యోగా శిబిరము యోగా టీచర్ వెంకటరమణ చేత నిర్వహించి ఆయుష్ మందులను పంచాయతీ సెక్రటరీతో కలిసి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మౌనిక దావూద్ ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండరు గ్రామ పెద్దలు రమణారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు

# పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం అందించిన మండిపల్లి డా. లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7**
రామాపురం మండలం హసనాపురం గ్రామానికి చెందిన శివరాణి వెంకటరమణ కుటుంబంలో జరుగుతున్న వివాహ వేడుక సందర్భంగా, టిడిపి నాయకులు లిడా. మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి తమ సొంత నిధులతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. లిమండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఈ సహాయాన్ని అందజేస్తూ, కుటుంబానికి అండగా నిలిచారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.
ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోపగుడిపల్లి,నాగరాజు పల్లి,కాంపల్లి గ్రామాలలో పర్యటించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7**
మంగళవారం రోజు ఉదయం మండలంలోని గోపగుడిపల్లి, నాగరాజుపల్లి, కాంపల్లి గ్రామాలలో నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు..
ఈ సందర్భంగా గ్రామాలలోని పలువురు అభిమానులు టిడిపి సానుభూతిపరుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు..
ఈ సందర్భంగా అభిమానులు కార్యకర్తలు ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి తో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చిన్నకండ్లేరు చెరువుకు గండి రైతుల్లో ఆందోళన..!

పుల్లలచెరువు జనసముద్రం ఏప్రిల్ 8





మండల కేంద్రంలోని చిన్నకండ్లేరు చెరువుకు మళ్లీ గండి పడడంతో స్థానిక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గతంలో కూడా లీకేజీ కారణంగా చెరువులోని నీరు వృథా అయిన ఘటన మరువకముందే, మరోసారి అదే పరిస్థితి పునరావృతంకావడంరైతాంగాన్ని కలవరపెడుతోంది. ఎండాకాలం ప్రారంభమైన ఈ సమయంలో చెరువు నీరు వృథా కావడం వల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉందని రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.చెరువు కట్ట దిగువ భాగంలోని లెఫ్ట్ కెనాల్ నుంచి భారీగా నీరు బయటకు వెళ్లిపోతుండటంతో పరిస్థితి మరింత విషమిస్తోంది.చెరువు అంతర్భాగంలో గండి పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో చెరువును పరిశీలించిన వెలుగొండ ప్రాజెక్ట్ తీగలేరు (టీ-5) సాధన సమితి సభ్యులు, రైతు సంఘం నాయకులు జీవి గురునాథం, కె. జానకి రఘు, కొత్త చిన్న మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలోని కంభం చెరువు తర్వాత రెండవ అతిపెద్ద చెరువు చిన్నకండ్లేరు అని తెలిపారు. ఇంత ముఖ్యమైన నీటి వనరును నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.గతంలో కూడా ఇలాగే లీకేజీ ఏర్పడినప్పుడు తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి సమస్యను మూలంగా పరిష్కరించలేదని వారు విమర్శించారు. ఈసారి మాత్రం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు. చెరువు కట్ట ఇరువైపులా ముల్లకంప చెట్లు, అడవి మొక్కలు విస్తరించి ఉన్నప్పటికీ వాటిని తొలగించేందుకు కూడా అధికారులు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం చెరువు ఆయకట్టు కింద వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు సాగులో ఉన్నాయని, నీరు ఇలాగే వృథా అయితే పంటలతో పాటు త్రాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఎదురవుతున్నప్పటికీ చెరువు పునరుద్ధరణపై ఇచ్చే హామీలుఆచరణలోకి రావడం లేదని విమర్శించారు. చిన్నకండ్లేరు చెరువులో నీరు సమృద్ధిగా ఉంటే ఉమ్మడివరం, గారపెంట, చెన్నపాలెం, అక్కపాలెం, శతకోడు, తెల్లగట్ల తదితర గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని రైతులు అన్నారు.కాబట్టి చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టాల్సి వస్తుందని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్ట్ తీగలేరు సాధన సమితి సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ విజయవంతానికి చర్యలు

## నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



నెల్లూరు,ఏప్రిల్ 7,జనసముద్రం జిల్లా ప్రతినిధి

నెల్లూరు నుడా కార్యాలయంలో ప్రతి ఒక్కరు ఎల్ఆర్ఎస్ ను సిరియస్ గా తీసుకోవాలన్న చైర్మన్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు మంత్రి నారాయణ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్లతో సమావేశమైన కోటంరెడ్డి ల్యాండ్ రెగలైజేషన్ స్కీం ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. అక్రమ లేఅవుట్లు, అనధికారిక భూములను చట్టబద్ధం చేయడానికి ఇదో మంచి అవకాశం అన్నారు.. నెల్లూరు కందుకూరు ఆత్మకూరు కావలి మున్సిపల్ కమిషనర్లతో కూడా కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వైస్ చైర్మన్ మొగిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ మాట్లాడారు.

ఎల్ఆర్ఎస్ పై అవగాహన కల్పించేందుకు, దాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలన్నారు.. వార్డ్ ప్లానింగ్ అధికారులు కొత్తగా ఉండడంతో కొంతమేర జాప్యం జరుగుతోందని తన దృష్టికీ వచ్చిందని.. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు కమిషనర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తామని . ఎల్ఆర్ఎస్ ను విజయవంతంగా నిర్వహించాలని కోటంరెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ కష్టపడితేనేఈపథకాన్నివిజయవంతంచేయొచ్చన్నారు . ఈ కార్యక్రమంలో కమిషనర్లతో పాటు నూడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డులకు దరఖాస్తు చేసుకోండి,సమాజంలో గౌరవం, గుర్తింపు పొందండి

## జాతీయ సేవా పురస్కార అవార్డులు

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 07
(రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్
పాణ్యం లోకేష్ బాబు)






భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అనుబంధ సేవా కార్యక్రమాలు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ & మహిళా శక్తి ఆర్గనైజేషన్ తిరుపతి & ఏ.పీ. పి.టి.డి.డి.ఇ.ఏ,& జీవనజ్యోతి ఆనంద నిలయం & జె డి యు ఎస్ అనుబంధంతో స్వామి వివేకానంద జాతీయ సేవా పురస్కార అవార్డులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా పురస్కార అవార్డులు ఏప్రిల్ 14న జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రాంగణంలో అవార్డు గ్రహీతలకు ప్రధానం చేయుటకు భారత ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఉన్నత స్థాయిలో అవార్డులు అందుకున్న అవార్డు గ్రహీత ల చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేస్తారని జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ స్వామి వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఒక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు

సమాజంలో ప్రతి ఒక్కరూ వారిలో ఉన్న ప్రతిభ కళ నైపుణ్యం సేవ మొదలగు ఎన్నో మరి ఎన్నో కళ ల కు గుర్తింపు జాతీయ పురస్కార అవార్డులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు గొప్ప అవకాశం ఉమ్మడి సేవా ట్రస్టుల ద్వారా జీవనజ్యోతి ఆనంద నిలయం కల్పిస్తుంది సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ 9703105755,8919311024,9030068619, 7382868619,8501005384,9440883354

# చిన్న వెంకన్న క్షేత్రానికి ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల ఏర్పాటు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
ఏప్రిల్ 7 ద్వారకాతిరుమల.



రాష్ట్రంలోని మరో రెండు ప్రముఖ దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించింది. అందులో భాగంగా ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్గా ఎన్.వి.సుధాకర్ రావుతోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను మంగళవారం నియమించింది.పాలక మండలి సభ్యులుగా 13 మంది టీడీపీ, 2 జనసేన, 1బీజేపీ సభ్యులకు చోటు కల్పించింది.

1 ఎస్.వి. సుధాకర్ రావు ,చైర్మన్
నూజివీడు.
2 చింతమనేని హనుమంతరావు
గోపాలపురం వేంపాడు ,టీడీపీ.
3 యెలమాటి శ్రీనివాసరావు
గోపాలపురం నల్లజర్ల ,టీడీపీ.
4 శివకృష్ణ బ్రహ్మయ్య చలువాద
ఏలూరు,టిడిపి.
5 పల్లి శ్రీనివాస్ రెడ్డి
అనపర్తి ,టిడిపి.
6 సత్యనారాయణ ఆల్టి
తణుకు ,బీజేపీ.
7.కాకి సురేష్ కుమార్
గోపాలపురం , జనసేన.
8.అచ్చుత సత్యనారాయణ
గోపాలపురం ,టీడీపీ.
9 .హోట వీరభద్రరావు
గోపాలపురం , టీడీపీ.
10. కంపసాటి నాగ సీత
గోపాలపురం ద్వారకాతిరుమల , టీడీపీ.
11.పాలూరి వెంకట చరిత
గోపాలపురం యర్నగూడెం టిడిపి.
12 కింతాడ కళావతి
నెల్లిమర్ల, టిడిపి.
13 బత్తిన ప్రమీల
గూడూరు , టీడీపీ.
14 కడియం సత్యవతి
గోపాలపురం, దుద్దుకూరు టీడీపీ.
15 చిరుగూరి సుశీల
ప్రత్తిపాడు టీడీపీ.
16 కాసిరెడ్డి మధులత
తాడేపల్లిగూడెం, జనసేన.
17 యు.కే. సుహాసిని
ఎమ్మిగనూరు ,టిడిపి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





తూర్పుగోదావరి/సీతానగరం/
ఏప్రియల్ 07/జనసముద్రం న్యూస్ :

సీతానగరం మండలంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
పురుషోత్తపట్నం, వంగలపూడి, సింగవరం, సీతానగరం, లంకూరు, చినకొండేపూడి, రాపాక, రఘుదేవపురం, ముగ్గళ్ళ, ఇనుగంటివారిపేట, మునికూడలి, కాటవరం, మిర్తిపాడు మరియు ఉండేశ్వరపురం గ్రామాల్లోని సుమారు 20 మంది లబ్ధిదారులకు చెక్కులను నేరుగా వారి గ్రామాలకే వెళ్లి అందజేస్తారు. ఈ కార్యక్రమంలో జనసేనికులు, వీర మహిళలు, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చైతన్యకు ఘన వీడ్కోలు

తూర్పుగోదావరి/ సీతానగరం/
ఏప్రియల్ 07/జనసముద్రం న్యూస్ :



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఆరేళ్లుగా విశేష సేవలు అందించిన వైద్యాధికారి డాక్టర్ ఏ.వీ.కే. చైతన్య ఉన్నత చదువుల కోసం మంగళవారం విధులనుండి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పదవీ కాలంలో సహకరించిన మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 07/ జనసముద్రం న్యూస్ :

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ ఎం. శైలజా రాణి, డాక్టర్ ఆర్. జగదీష్ కృష్ణ ఆధ్వర్యంలో 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిన "ఆరోగ్యం కోసం అందరూ ఏకమవుదాం – విజ్ఞానానికి మద్దతు పలుకుదాం" అనే నినాదంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ కృష్ణ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, పర్యావరణాన్ని కాపాడుతూ, మూఢనమ్మకాలను వీడాలని సూచించారు.
అనంతరం సిబ్బంది "ఆరోగ్యమే మహాభాగ్యం" అంటూ ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఈ.ఓ వై.ఎస్. రాయుడు, పి.హెచ్.ఎన్ ఆదిలక్ష్మి, సూపర్వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్లు, ఏ.ఎన్.ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండును వెంటనే ప్రారంభించాలి

లక్కిరెడ్డిపల్లి ,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 07



లక్కిరెడ్డిపల్లి లోనిఆర్టీసీ బస్టాండు 40 లక్షల రూపాయలతో పూర్తిచేసి ప్రారంభించకుండా నిరుపయోగంగా వదిలేశారని బస్టాండ్ వెంటనే ప్రారంభించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగల శ్రీనివాసులు పేర్కొన్నారు.ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన బస్టాండ్ ను ఉద్దేశిపూర్వకంగా వాడుకోలోకి తీసుకురాకపోవడం చాలా బాధాకరమన్నారు ఆర్టీసీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనాలను నిరుపయోగ వదిలేయడం బాధ్యత బాధ్యత రాహిత్యానికి దానికి నిదర్శనం అన్నారు ఆర్టీసీ అధికారులు కేవలం పేపర్ల పై పనులు పూర్తయ్యాయని చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు ప్రయాణికులకు రోడ్డుపక్కనే ఎండలో వర్షంలో బస్సుల కోసం గంటలు తరబడి నిలిచి ఉన్నారని ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం ధోరణి వదిలి ఆర్టీసీ బస్సులను బస్టాండ్ కు మళ్లింపు చేసి ప్రయాణికులను బస్టాండ్ వచ్చేటట్టు చూడాలన్నారు అలాగే మరుగుదొడ్లు త్రాగునీరు వసతులు కల్పించాలని వారు ఆర్టిసి అధికారులు కోరారు పార్టీ అధికారంలో స్పందించకపోతే అవసరమైతే రోడ్డు రాస్తాలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు కొమ్ము ఓబులేసు ఆంజనేయులు జగన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి



తూర్పుగోదావరి/ సీతానగరం/
ఏప్రియల్ 07/ జనసముద్రం న్యూస్ :

నేరాల నియంత్రణ మరియు రోడ్డు భద్రతే లక్ష్యంగా కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.వి.వి.ఎస్. మూర్తి స్థానిక బ్యాంకు అధికారులు, విద్యా సంస్థల యజమానులు మరియు పెట్రోల్ బంక్ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మూర్తి మాట్లాడుతూ బ్యాంకులు, పెట్రోల్ బంకులు మరియు పాఠశాలల వద్ద తప్పనిసరిగా ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని, రద్దీ ప్రాంతాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా పాఠశాల బస్సుల విషయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అతివేగాన్ని అదుపు చేసేందుకు అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు.
ఈ సమావేశంలో కోరుకొండ ఎస్ఐ అంకంరావు, సీతానగరం ఎస్ఐ బి. వినయ్ ప్రతాప్ మరియు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మాచర్ల చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకున్న కారంపూడి టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 7;

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో కొలువై యున్న మాచర్ల ప్రజల ఆరాధ్య దైవం చెన్నకేశవ స్వామి తిరునాళ్ళ సందర్భంగా కారంపూడి పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ మరియు పలువురు నేతలు స్వామి వారిని దర్శించుకొని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram